ప్రతిఒక్కరూ మూడు మొక్కలు నాటాలి

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు



వృక్షార్చన పోస్టర్ విడుదల చేస్తున్న బాసుహన్మంతు నాయుడు

గద్వాల రూరల్, ఫిబ్రవరి 16 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం ప్రతిఒక్కరూ మూడు మొక్కలు నాటాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు హన్మంతునా యుడు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులకు సూచించారు. సోమవారం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరిం చకొని వృక్షార్చన పోస్టర్‌ను మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల, కార్యకర్తలతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్‌కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన(హరితసేనా వృక్షార్చన) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన హరిత సేనా వృక్షార్చన కార్యక్రమంలో అందరూ పాల్గొని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటి ఎదుట ప్రతిఒక్కరూ మూడు మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత హరంతో రాష్ట్రమంతటా మొక్కలు నాటి రాష్ట్రాన్ని పచ్చగా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

మూడు మొక్కలు నాటిన వారు ఫొటో తీసి 9000365000 నెంబర్‌కు వాట్సాప్ పంపాలని సూచించారు. ప్రతిఒక్కరం మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదామని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి రాష్ట్రాన్ని కాలుష్య రహిత రాష్ట్రంగా తీర్చిద్దుదామన్నారు. ఈ మహోత్తర కార్యక్రమంలో అన్ని వర్గాల వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌నాయుడు, శ్రీరాములు, తిరుమలేశ్, బీచుపల్లినాయుడు, వెంకటేశ్వరరెడ్డి, వీరేశ్‌గౌడ్, రాజు, తిమ్మప్ప, మాజ్, చిన్న, అంజి, సత్యన్న, బాలస్వామి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కార్తీక్

గద్వాల రూరల్, ఫిబ్రవరి 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని ఈనెల 20న తలపెట్టిన చలో హైదరా బాద్ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమో క్రసీ జిల్లా నాయకుడు జమ్మిచేడు కార్తీక్ పి లుపునిచ్చారు. ఆదివారం ఆయన అందుకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లాకేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడి 14నెలల పూర్తయిన ఇప్పటి వరకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. రేషన్‌కార్డుల లేని పేదలందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. రైతు రుణమాఫీ రూ. 2లక్షల వరకు మాఫీ చేయడంలో విఫలమయ్యారు. రైతుభరోసా పథకాన్ని రూ.15వేల నుంచి రూ.12వేలకు కుదించి అదికూడా విఫలమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ఈ నెల 20వ తేదీన చేపట్టిన చలో హైదరా బాద్ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కోళ్ల అంజి, రామకృష్ణ, రాజు, రంగస్వామి, కృష్ణ, లక్ష్మన్న, నారాయణ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలో విద్యార్థుల ప్రతిభ

కొత్తకోటలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేస్తున్న దృశ్యం

కొత్తకోట, ఫిబ్రవరి 16 : కొత్తకోట పట్టణంలో ఆదివారం విద్యార్థులకు తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కొత్తకోట, పాలెం, కనిమెట్ట, మోజర్ల, గోవిందహళ్లి గ్రామాలకు చెందిన మొత్తం 249మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, మాజీ జెడ్పీటీసీ పీజే.బాబు, ఎస్సై ఆనంద్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి హాజరై విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం సాధించాలన్నారు. అనంతరం కరాటే కోచ్‌లు మాట్లాడుతూ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా భారీఎత్తున విద్యార్థులకు టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ రవి, శివశంకర్, పరశురాం, నరేశ్ నాయుడు, రమేశ్‌రెడ్డి, సంతోష్, గౌతమ్ శివయ్య, యాదగిరి, కురుమూర్తి, అంజి, రాము, అరవింద్, వెంకటేశ్, విద్యార్థులు, అభిలషక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు పురిటిగడ్డ అమరచింత

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

అమరచింత, ఫిబ్రవరి 16: దేశ సంపదను అందరికి పంచి అసమానతలు లేని సమాజం కోసం పాటుపడే ప్రజా పోరాటాలకు పురిటిగడ్డ అమరచింత అని ఆ స్ఫూర్తితోనే తన నలబై ఏండ్ల కమ్యూనిస్టు జీవతంలో ప్రజా సమస్యలపై ఎక్కడ రాజీలేని పోరాటం చేశానని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సీపీఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన జాన్‌వెస్లీ ఆదివారం రాత్రి మొదటిసారిగా అమరచింతకు రావడంతో సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆయనకు పార్టీలకు అతీతంగా ఘన స్వాగతం పలికి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపద మొతం యాబై శాతం రెండు వందల మంది కార్పొరేట్ శక్తుల చేతిలో ఉందని ఆ సంపదను అందరికి పంచడానికి వామపక్షల పార్టీల నాయకులు ఐక్యంగా ఉద్యమించాలని సూచించారు. అంతకు ముందు పార్టీలకు అతీతంగా ప్రజలు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం జెడ్పీ పాఠశాల ఎదుట అభినందన సభ నిర్వహించారు.

కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు సాగర్, భూపాల్, జిల్లా నాయకులు గోపి, వెంకటేశ్, ఆజయ్, టీపీపీసీ అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నాగభూషణంగౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అమరచింత అభినందన సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

అడుగంటుతున్న ఆర్డీఎస్

- ఆందోళనలో ఆయకట్టు రైతులు
- ఆనకట్టలో 4 అడుగుల నీటిమట్టం
- ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 179 క్యూసెక్కులు విడుదల
- టీబీ డ్యాం నుంచి కొనసాగుతున్న జాయింట్ ఇండెంట్ నీటి విడుదల
- టీబీ డ్యాంలో 42.203 టీఎంసీలు

అయిజ : ఆర్డీఎస్ ఆనకట్టలో అడుగంటుతున్న నీటిమట్టం

అయిజ, ఫిబ్రవరి 16 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టలో నీటిమట్టం అడుగంటుతోంది. దీంతో ఆర్డీఎస్ ఆయకట్టులో పంటలు సాగు చేసిన రైతులు ఆందో ళ చెందుతున్నారు. ఆనకట్ట నుంచి కేవలం 179 క్యూసెక్కులు చేరుతుండగా, కర్ణాటక పరిధిలోని డిస్ట్రి బ్యూటరీలు 12వరకే నీరు చేరుతోంది. తెలంగాణ సరిహద్దులోని సింధనూర్ హెడ్‌రె గ్యులేటరీ వరకే నీరు నిలిచిపోవడంతో ఆర్డీఎస్ ప్రధాన కాల్వ ఒట్టిపోయింది. టీబీ డ్యాం నుంచి ఆర్డీఎస్ ఇండెంట్‌తోపాటు కేసీ కెనాల్ ఇండెంట్ నీటిని తుంగభద్ర నదిలోకి విడుదల చేసినప్పటికీ ఎగువన ఉన్న కర్ణాటక ఎత్తిపోతల పథకాలు, రైతుల మోటార్ల ద్వారా అక్కడి రైతులు తోడేస్తుండటంతో ఆర్డీఎస్ ఆనకట్టకు నీటి చేరిక ఆలస్యమవుతుంది. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఆర్డీఎస్ ఆయకట్టుకు చుక్కనీరు చేరకపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. రెండు రోజుల్లో ఆర్డీఎస్ ఆనకట్టకు నీరు చేరితేనే పంటలకు నీరు అందే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఆదివారం ప్రధానకాల్వకు 179 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, ఆనకట్టలో 4అడు గుల నీటి నిల్వ ఉన్నట్లు ఆర్డీఎస్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కర్ణాటకలోని టీబీ డ్యాం నుంచి ఆర్డీఎస్ నీటి వాటా కింద విడుదల నీరు సోమవారం ఆనకట్టకు చేరుతుందని ఆయన పేర్కొన్నారు. ఏపీలోని కర్నూల్ జిల్లా కేసీ కె నాల్ ఇండెంట్ నీరు శనివారం నుంచి పదిరోజుల పాటు రోజుకు 2వేల చొప్పున 1.7 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పా రు. ఆర్డీఎస్ ఆనకట్టకు సకాలంలో నీరు చేరితేనే పంటలు ఎండవని, ఆ దిశగా అధికారులు, ప్రభుత్వం ప్రత్యే క చొరవ తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

అయిజ : మేడికొండ సమీపంలో ఒట్టిపోయిన ఆర్డీఎస్ ప్రధానకాల్వ

టీబీ డ్యాంలో 42.203 టీఎంసీల నిల్వ..

కర్ణాటకలోని తుంగభద్ర డ్యాంలో ప్రస్తుతం 42.203 టీఎంసీల నీటి నిల్వ ఉండగా, అవుట్‌ఫ్లో 9,713 క్యూసెక్కులు ఉన్నది. 105.788 టీఎంసీల గరిష్ఠ సామర్థ్యం కలిగిన టీబీ డ్యాంలో ప్రస్తుతం 42.203 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. 1633అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికి గానూ ప్రస్తుతం 1612.25 అడు గులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘు మేంద్ర తెలిపారు.

ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

పాన్‌గల్, ఫిబ్రవరి 16 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మి, నాయకుడు చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో 420 హామీలిచ్చి ప్రజలను నిండా ముంచిందన్నారు. రుణమాఫీ, రైతు భరోసా పూర్తిచేయని ప్రభుత్వం దానిని పూర్తి చేశామని జబ్బలు చరుస్తున్నదని ఆరోపించారు. ఎన్నికల వరకు రైతు భరోసా ఇవ్వాలని తర్జనభర్జన పడిన ప్రభుత్వం చివరకు ఏ భూపరిమితి లేకుండానే చిన్న, పెద్ద రైతులందరికీ వర్తింపజేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఎగ్గొట్టి, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసేందుకు పూనుకున్నదని ఆరోపించారు.

నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 16 : తెలంగాణ జాతిపిత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు వనపర్తి పట్టణ అధ్య క్షుడు పలుస రమేశ్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:30 గంటలకు పాలి టెక్నిక్ కళాశాల మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమం, అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అందుకని వివిధ హోదాల్లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు వృక్షార్చన

అయిజ, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం అయిజ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు వృక్షార్చన చేయనున్నట్లు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. రాజ్యసభ మాజీ సభ్యులు జోగినిపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్య క్రమంలో భాగంగా అయిజ పట్టణంలో మొక్కలు నాటనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు ప్రతిఒక్కరూ మూడు మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. తొలి సీఎంగా కేసీఆర్ చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రాన్ని పచ్చని హారంగా మలిచాడని, అందులో భాగంగానే ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. మొక్కలు నాటిన ప్రతిఒక్కరూ 9000365000 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫోటోస్ పంపాలని సూచించారు.

కంటి వైద్య శిబిరం ప్రారంభం

కొత్తకోట, ఫిబ్రవరి 16 : కొత్తకోట పట్టణం 14వార్డు ఎంబీ చర్చి ఆవరణలో ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్య క్షుడు జనుంపల్లి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీసాయి నేత్రాలయ కంటి దవాఖాన వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎన్‌జే. బోయేజ్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఉచిత కంటి పరీక్షలు చేయించుకునేందుకు మంచి అవకాశంగా భావించాలని, ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు

అ'పూర్వ'సమ్మేళనం

పాన్‌గల్‌లో 2003-2004 చదువుతున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్న పూర్వ విద్యార్థులు

పాన్‌గల్,ఫిబ్రవరి 16: మండలకేంద్రంలోని ఉన్నతపాఠశాలలో 2003-04 ఏడాదిలో పదోతరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఆనాటి తీపి జ్ఞాపకాలు, అనుభవాలను ఒకరినొకరు గుర్తు చేసుకొని ఆటపాటలతో ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపా ధ్యా యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో దామోదర్ రెడ్డి, నారాయణరెడ్డి, భద్ర చెన్నయ్య, సుధీర్‌రెడ్డి, సూర్యనారాయణ, ముత్యంరెడ్డి, ఎండీ.గౌస్ రిటైర్డ్ టీచర్లు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

స్నేహితులతో కలసి కేక్ కట్ చేస్తున్న ఆస్ట్రేలియా నుంచి వచ్చిన అరుణ

స్నేహితుల కలయిక కోసం ఆస్ట్రేలియా నుంచి..

మానవపాడు, ఫిబ్రవరి 16 : చిన్ననాటి మిత్రులను కలుసుకునేందుకు ఆస్ట్రేలియా నుంచి వచ్చి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 36 ఏండ్ల తర్వాత 1989 ఏడాదిలో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమరవాయి గ్రామానికి చెందిన అరుణ ఆస్ట్రేలియా నుంచి రావడం విశేషం. కేవలం ఈ ఆత్మీయ సమ్మేళనానికి ఆస్ట్రేలియా నుంచి రావడంతో మిత్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులు చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తాము విద్యా బుద్ధులు నేర్పిన విద్యార్థులు ప్రయోజకులు కావడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యా యులు ఆనందపడ్డారు. పూర్వపు విద్యార్థులు కేక్‌కట్ చేసి ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఈశ్వర్‌రెడ్డి, వెంకటాచలం, నాగన్‌గౌడ్, సీతారామయ్య, బజారన్న పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

34వ సబ్ జూనియర్స్ రాష్ట్ర కబడ్డీ టోర్నమెంట్ ఎంపికలు

రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికైన జిల్లా జట్టు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 16: 34వ సబ్ జూనియర్స్ స్టేట్ కబడ్డీ టోర్న మెంట్‌కు వనపర్తి జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించినట్లు జిల్లా కబడ్డీ అసో సియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుర్మయ్య, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో 80మంది బాలురు, 50 మంది బాలికలు పాల్గొనగా 12మంది బాలురు, 12బాలికలు వనపర్తి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 20 నుంచి 23వ తేదీ వరకు వికారా బాద్ జిల్లా కేంద్రంలో జరిగే 34వ సబ్ జూనియర్స్ స్టేట్ కబడ్డీ టోర్న మెంట్‌లో పాల్గొననున్నట్లు వారు చెప్పారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను వారు అభినందించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాం క్షించారు.

కార్యక్రమంలో పీడీ కుమార్, జేఏసీ వేణుగోపాల్, కబడ్డీ సీనియర్ క్రీడాకారుడు తిరుపతయ్య, పీడీలు కీజర్ బాబా, మధు, రవికిర ణ్‌గౌడ్, రాజేందర్, శ్యామల, ఝాన్సీ, సీనియర్ క్రీడాకారులు వెంకట్రాములు, కేశవ్, ఖలీల్, వ్యాయామ ఉపా ధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గోపాల్‌పేట, ఫిబ్రవరి 16 : మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన చెట మోళి పెద్దబాలయ్య (75) అనా రోగ్యంతో మృతిచెందగా, ఆదివారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు శ్రావణ్‌కుమార్ రూ. 2వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో లక్ష్మయ్య, అయ్యన్న, కృష్ణయ్య, మల్లయ్య, శ్రీను, సహదే వుడు, నారాయణ, మాసయ్య, మునేశ్, బాలరాజు తదితరులు ఉన్నారు.

హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

పవన్‌నాయుడు (ఫైల్)

ఎర్రవల్లి చౌరస్తా ఫిబ్రవరి 16 : పదోపటాలంలో ఆత్మహత్య చేసుకొని హెడ్‌కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకున్నది. ఎస్సై వెంకటేశ్, స్థానికుల కథనం మేరకు నంద్యాల జిల్లా నందికొ ట్కూర్ పగిడాల గ్రామానికి చెందిన పవన్‌నాయుడు(34) పదోపటాలంలో హెడ్‌కానిస్టే బుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈయన 2013లో కాని స్టేబుల్‌గా భర్తీ అయ్యారు. ఆదివారం సాయంత్రం ఉరేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు పవన్‌నా యుడును గద్వాల దవా ఖానకు తరలించగా పరి శీంచిన డాక్టర్లు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఇతడికి కొడుకు, కూతురు ఉన్నారు. పవన్‌నాయుడు ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. ఘటనపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందిన వెంటనే ఘటనపై కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

అయిజ, ఫిబ్రవరి 16 : పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి ఉత్సవాలకు ఎస్సీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు శాంతినగర్ సీఐ టాటాబాబు వెల్లడించారు. ఆదివారం ఆలయంలో ఎస్సై శ్రీనివాసరావుతో కలిసి సీఐ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగ ణాన్ని పరి శీంచారు. సోమవారం రథోత్సవం దృష్ట్యా పోలీసు బలగాలతో బందోబస్త్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రూ.2 లక్షలు చెల్లిస్తా..కేసు తీసేయండి

- బేరాసారాలకు తెరలేపిన ఏఆర్ కానిస్టేబుల్
- సామాజిక మాధ్యమాల్లో ఈ వ్యవహారంవైరల్

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 16 : గత శుక్రవారం గద్వాల మండలంలో పరుమాల స్టేజీ సమీపంలో పేకాట స్థావరంపై గద్వాల పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 10మందిలో ఐదు గురు పోలీసులు పట్టుబడగా.. మరో ఐదుగురు పరారయ్యారు. పరారీ అయిన వారిలో ఓ ఏఆర్ కానిస్టేబుల్ ఉండడం చర్చనీయాంశంగా మారింది. అసాంఘిక కార్యక్రమాలను అడ్డుకట్ట వేయాల్సిన పోలీసులే...పేకాట అడుతూ పట్టుబడడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. తాను పేకాట ఆడుతూ పట్టుపడితే...తన ఉద్యోగానికి ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని ఉద్దేశంతో పేకాట సంబంధించిన కేసును తీసేస్తే.. రూ.2లక్షల చెల్లించేందుకు ఏఆర్ కానిస్టేబుల్ మధ్యవర్తుల ద్వారా బేరాసారాలకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీనిపై శిక్షలు సామాన్యులేనా....పోలీసులకు లేవా అంటూ సామాజిక మధ్యమాల్లో చర్చ మొదలైయింది. ఈ వ్యవహారంపై గద్వాల ఎస్సై శ్రీకాంత్‌ను వివరణ కోరగా..పేకాట వ్యవహారంలో ఎవరిని వదిలిపెట్టే సమస్యలేదని పరారీ అయిన వారిని పట్టుకొని వారిపై కూడా కేసు నమోదు చేశాం. వారికి కూడా నోటీసులు అందజేశాం.

పశువుల దవాఖాన

మూగజీవాలకు తప్పని గోస

- జీవాల్లో పెరుగుతున్న నట్టల గుట్టలు
- దవాఖానల్లో కొరతగా మందుల నిల్వలు
- ఇబ్బందులు పడుతున్న పెంపకం దారులు
- పట్టించుకోని ప్రభుత్వం
- మృత్యువాతతో తగ్గుతున్న పశుసంపద

అలంపూర్, ఫిబ్రవరి 16 : తెలంగాణలో వ్యవసాయానికి అనుబంధంగా పాడి సంపద కొనసాగుతున్నది. ప్రభుత్వ దవా ఖానల్లో పశువులకు నట్టల నివారణ మందులు లభించక ఆందోళన చెందుతున్నారు. చికిత్స సమయానికి మందులు లభించకపోవడంతో మూగజీవాలు మృత్యువాత పడుతుండడంతో రైతులు పశు సంపదను కోల్పోయే పరిస్థితి నెల కొన్నది. గత కొన్నేండ్లుగా మందుల సరఫరా కావడం లేదు. ఆర్థికంగా ఉన్న పశుపోషకులు తప్పనిసరి అనుకుంటే ప్రైవేట్ దుకాణాల్లో డబ్బులు చెల్లించి కొనవల్సిన పరిస్థితి ఏర్ప డింది. దీంతో ఆర్థికంగా నష్ట పోవాల్సి వస్తుందని పశుపోషకులు ఆందో ళ చెందుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సగానికి పైగే జీవాలు నట్టల వ్యాధితో కొట్టుమిట్టాడుతున్నాయి. గత కేసీఆర్ ప్రభుత్వంలో మూడునెలలకోసారి నట్టల నివారణ మందులు సరఫరా అయ్యేవి. సరైన సమయంలో సరైన వైద్యం అందక జీవాలు ఎదుగుదల లోపించి పశువుల పోషకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చాలా వరకు జీవాలు నట్టల వ్యాధితో బాధపడుతూ మృత్యువాత పడుతున్నాయి.

గతంలో జీవాల వద్దకే వైద్యం

గత కేసీఆర్ ప్రభుత్వంలో పశు సంవర్ధక శాఖ వైద్యులు పొలాల్లో పశువుల వద్దకు వెళ్లి నేరుగా అక్కడే జీవాలకు వైద్యం అందించేవారు. చికిత్స అనంతరం అవసరమైన మందులు ఉచితంగా అందించే వారు. కేసీఆర్ పాలనలో చివరి వరకు పశువులకు సంబంధించిన మందులు పూర్తిగా సరఫరా చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పశు సంపదను పట్టించుకోవడంలేదని పాడి పశువుల, గొర్రెల కాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవాలకు సంతానం పుట్టిన వారంరోజుల్లోపే నట్టల నివారణ మందులు తాగిస్తేనే మంచి ఫలితం ఉంటుంది. లేగ దూడలకు వ్యాధి నిరో ధక శక్తి పెరగడంతోపాటు మృత్యువాత పడకుండా కాపాడుకోవచ్చు. జీవాలకు మూడు నుంచి నాలుగు నెలలకోసారి నట్టల నివారణ మందు తప్పనిసరిగా తాగించాలి. అలా చేయడం వల్ల జీవాల్లో ఆరోగ్యకరమై మాంసం వృద్ధి చెందుతుంది. దీంతో కాపరులు లాభపడడానికి అవకాశం ఉంటుంది. వ్యాధికారక పశువులకు పేడ పరీక్షలు నిర్వహించి గుడ్లు, లార్వాలు కనిపిస్తే నట్టల మందు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతి ఏడాది జనవరి, మే, ఆగస్టు, నవంబర్ నెలల్లో పశువులు నట్టల వ్యాధి బారిన పడే అవకాశం ఉన్నది.

జిల్లాలో పశు సంపద ఇలా..

ఆవులు కోడెలు, దూడలు, ఎద్దులు	55,237
గేదెలు, దున్నలు, దూడలు	51,063
గొర్రెలు	2,12,000
మేకలు	63,215
కోళ్లు	1,07,000

జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం 255 గ్రామ పంచాతీలకు గానూ మూడు అనుబంధ గ్రామాలు మొత్తం 258 గ్రామాలు ఉన్నాయి. వాటిలో ప్రతి మూడు గ్రామ పంచాయతీలకు ఒకటి చొప్పున